# కర్నూలు I నంద్యాల వార్త

9 ఫిబ్రవరి , 2024 | శుక్రవారం | పేజీలు 4


## కౌంటింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ డా.సృజన



**కర్నూలు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్, రిసెప్షన్ సెంటర్లకు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆర్వోలు, నియోజక వర్గ కేంద్రాల తహశీల్దార్లు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్ లు, రిసెప్షన్ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ బ్లాక్ లో 4 నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో 2 నియోజకవర్గాలు, ఆడిటోరియంలో 2 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ బ్లాక్‌కు సంబంధించి ఆ బ్లాక్‌ల పక్కనే రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సంబంధిత పోలింగ్ సామగ్రిని అందజేయడానికి సులభంగా ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు పూర్తిగా బాధ్యత తీసుకొని స్ట్రాంగ్ రూమ్స్‌కు కావల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌లకు సంబంధించి కూడా లైఫ్ సైన్స్ బ్లాక్ లో రెండవ అంతస్తులో ఒక హాల్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, డిఆర్ఓ మధుసూధన రావు, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, డిటిసి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ నుండి టిడిపి అభ్యర్థిగా పోటి చేస్తాను..!




**ప్యాపిలి పిబ్రవరి8(ప్రభాతవార్త):** డోన్ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా పోటి చేస్తామని నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. ప్యాపిలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్ల, కెయి కుటుంబాల నుండి మాట తీసుకున్న తరువాతనే ఆర్థికశాఖ మంత్రి ఓడిస్తామని బరిలో దిగినట్లు తెలిపారు. కోట్లకు డోన్ ఎమ్మెల్యే టిక్కెటు ఇస్తారంటూ సస్పెండ్ అయిన వారు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారిని దగ్గరకు తీసుకోవడం మంచిది కాదని స్పష్టం చేశారు. డోన్ అభ్యర్థిగా పోటి చేసేది నువ్వేనని చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరని భావిస్తున్నామని పేర్కన్నారు. టిడిపి కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి కష్టపడి పని చేస్తున్నామని తెలిపారు. సస్పెండ్ అయిన నాయకుల వెనక బుగ్గన ఉన్నారనే అనుమానాలను వ్యక్తంచేశారు. ఎవ్వరు ఎన్ని ఎత్తులు వేసినా బుగ్గనను ఓడించడం ఖాయమని..మాపై గెలవలేక జిమ్మిక్కులను చేస్తున్నారని ధ్వజమెత్తారు. ధర్మారం సుబ్బారెడ్డికే టిక్కెట్ ఇవ్వాలని చెప్పిన కోట్ల,కెయి కుటుంబాలు టిక్కెట్ ఆశించడం విడ్డూరంగా ఉందన్నారు. బుగ్గన అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందన్నారు. బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఉండగా ఖర్చులు పిసరంత ఉన్నాయని ఎద్దేవా చేశారు.13వేల రెవెన్యూలోటును 44వేలకోట్లకు, 35వేల కోట్ల ద్రవ్యలోటును 60వేల కోట్ల పెంచిన ఘనత బుగ్గనకే దక్కుతుందన్నారు.బడ్జెట్‌లో పన్నుల బాదుడే తప్ప కొత్త అంశాలు లేవన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రతి పథకం స్కామ్‌గా మారిందన్నారు. రానున్న ఎన్నికలలో అక్రమాల వైకాపాను ప్రజలు ఇంటికి సాగనంపుతారని తెలిపారు. సబ్‌ప్లాన్ నిధులు 75 వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించడంతో పాటు 30 బిసి పథకాలను రద్దు చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, గొల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్య, ఎర్రగుంట్లపల్లి వెంకటేశ్వరరెడ్డి, పెద్దపూజర్ల ప్రసాద్‌రెడ్డి, సుధాకర్‌గుప్త, నాగేంద్ర, చల్లా వీరా తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ.. కింగులు..!

- నేటికీ... చనిపోయిన ఎమ్మార్వో సంతకంతో పట్టా పాసు పుస్తకాలు
- వీటికి సూత్రధారి ఎవరు...?



**ఉదయం 8 గంటలకు రూ.5 వేలు ఇవ్వగానే రాత్రి 9 గంటలకే డీ నమూనా పేరు మీద పొలం పట్టా చేతికి అందుతుంది. వారం తర్వాత రూ.6 వేలు చెల్లిస్తే రూ.1000 ఆటో బాడుగకు, రూ.5 వేలు సర్వే చేయడానికి, మరో 15 లేదా 20 రోజులకు రూ.20 వేలు అందజేస్తే పొలం పాసు పుస్తకాలు చేతికి అందుతాయి. ఇలా రూ.30 వేలకు మూడు ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు పట్టా పాసు పుస్తకాలు అందుతాయి. ఇది నకిలీ కింగుల తంతు. ఇలా ప్రభుత్వ భూమిలో చెందిన పొలం పట్టా పాసు పుస్తకాలు పుట్టుకొస్తున్నాయి. వీటి సూత్రధారి ఎవరు...? ముఖ్యంగా చనిపోయిన ఎమ్మార్వో సంతకంపైన పట్టాలు వస్తున్నాయి. ఆ సంతకం చేసిన ఫోర్జరీ ఘనులెవ్వరూ...?**

**మిడుతూరు, ఫిబ్రవరి08, ప్రభాతవార్త;** మిడుతూరు మండలంలో నకిలీ పట్టా పాసు పుస్తకాల జోరు ఊపందుకుంది. వీటికి ఆకర్షితులైన ప్రజలు ఎలా ఆకర్షితులవుతున్నారో అంతు పట్టడం లేదు. ప్రజల అత్యాశ ఆ వైపు అడుగులు వేయిస్తుందా అనే విషయం తెలియాలి. మిడుతూరు మండలం సుంకేసుల గ్రామ పరిధిలోని పొలాలను నకిలీ కింగులు ఎంచుకున్నారు. పై చెప్పిన విధంగా విడతల వారీగా డబ్బులు చెల్లిస్తే పట్టా పాసు పుస్తకాలు చేఇకి అందుతాయి. గతంలో మిడుతూరు ఎంఆర్ఓ గా పని చేసిన రత్నపాల్ పేరుమీద పట్టా పాసు పుస్తకాలు వస్తున్నాయి. ఇక్కడ రత్నపాల్ 2006 సంవత్సరంలో ఎమ్మార్వోగా బాధ్యతలు నిర్వహించారు. అతను చనిపోయి ఇప్పటికీ దాదాపు పది సంవత్సరాలు పైగా ఉంటుందని తెలిసింది. కానీ ఇప్పటికే ఆయన సంతకానికి చాలా విలువ ఉంది. ముఖ్యంగా ఆయన సంతకం చేసినట్లు ఉన్న పట్టాలో 2019 సంవత్సరం అని ఉంది. దాని పక్కన ప్రభుత్వ రౌండ్ సీలు ఉంది. ఆ రౌండ్ సీలులో తహసీల్దార్ అని ఉంది. రత్నపాల్ ఇక్కడ విధులు నిర్వహిస్తున్నప్పుడు అతని హోదా ఎమ్మార్వోగా చెలామణిలో ఉండేది. 2019 సంవత్సరంలో చనిపోయిన ఎమ్మార్వో సంతకంతో పొలం పట్టాలకు డబ్బులు వసూలు చేస్తున్నారంటే వారు ఎంత బరితెగించారు. ఊహకందని విషయం. ఇప్పుడంతా తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో వ్యవహారమని అందరికీ తెలిసిన విషయమే అయినా నకిలీ కింగ్‌ల చేతిలో ప్రజలు అమాయకుల్లాడబ్బులు చెల్లించి మోసపోతున్నారు అని అర్థం చేసుకోవాలి.


• వివరాలు 2లో


## నంద్యాల వైసిపి అభ్యర్థి మళ్లి శిల్పానే..!



**నంద్యాల,పిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిది** నంద్యాల వైసిపి అభ్యర్థి మళ్లి శిల్పారవిచంద్ర కిశోరురెడ్డికే వైసిపి అదిష్టానము టికెట్టు కేటాయించింది.రాబోవు 2024 కురుక్షేత్ర ఎన్నికల సంగ్రామంలో విజయం గెలుపు గుర్రాల ఎంపికలో వైసిపి అదిష్టానము పూర్తిగా సమాచారమును సేకరించి సరి అయిన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నది.అందులో బాగంగా నంద్యాల అసెంబ్లీ టికెట్టు ఎంపికలో చాలా రోజులు నుండి తర్జన భర్జనలు జరిగాయి ఇలాంటి తరుణంలో ఐప్యాక్ టీం పూర్తిగా సర్వే చేశారు. దీనితో ఇక్కడ జరుగుతున్న అరోపనలు ఇతర కారణలను లెక్క చేయకుండా గెలుపే లక్ష్యం చేసుకుని తిరిగి సిట్టింగ్ ఎంఎల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డికే సీటు కన్‌ఫాం చేసింది.ఇక్కడ తెలుగు దేశం అభ్యర్థి ముస్లీం సామాజిక వర్గంనకు చెందిన వాడు కావడము అతనిని డీ కొట్టాలంటే డబ్బు, మంచి తనము ఉన్న శిల్పానే సరి అయిన నాయుకుడిని గుర్తించి తిరిగి శిల్పాకు సీటు కేటాయించారు.

## ఆళ్లగడ్డకు 25 వేల ఉద్యోగాలు, రెండు ఫ్యాక్టరీలు

**- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ యువతకు సంవత్సరానికి 5 వేల చొప్పున ఐదు సంవత్సరాలకు 25 వేల ఉద్యోగాలు, రెండు ఇండస్ట్రీలు నిర్మిస్తామని హామి ఇవ్వడం జరిగిందని మాజీ మంత్రి భూమా అఖీలప్రియ అన్నారు. గురువారం స్థానిక రామలింగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మై ఫస్టు ఓట్ టు సిబిఎన్ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ,భూమా విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు పూర్తిచేస్తామని హామి ఇచ్చారన్నారు. మండలానికి ఒక అన్నక్యాంటిన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. మొదటిసారి ఓటు వేసే యువత అలోచించి అభివృద్ధి ప్రధాత చంద్రబాబుక పట్టం కట్టాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీ వారియర్స్ టీమ్ చాంద్‌బాష, చల్లా నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, అనంత రామసుబ్బారెడ్డి, ఉల్లి వెంకటసుబ్బయ్య, హరిబాబు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## శ్రీశైలం ఆనకట్టను సందర్శించిన డ్యాం సేఫ్టీ అధారిటీ నిపుణుల బృందం



బృందం సభ్యుల్లో ఒకరు విలేకర్లతో మాట్లడుతూ జాతీయ డ్యామ్స్ యాక్ట్ సేఫ్టీ యాక్ట్ 2021 ప్రకారం మినిష్టి ఆఫ్ జలశక్తి ఆదేశాల మేరకు ఈ రోజు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి08,ప్రభాతవార్త :** భహుళార్ధక సాదక ప్రాజెక్టుగా పెరుగాంచిన తెలంగాణా,ఆంధ్ర రెండు సరిహద్దుల నడుమన వెలిసిన జలప్రదాయిని,లక్షాలాది ఎకరాలకు సాగునీరు,త్రాగునీరు అందించే శ్రీశైలం ఆనకట్ట ఆదునిక దేవాలయమును గురువారంనాడు జాతీయ డ్యాం సేఫ్టీ అధారిటి ఎన్డీఎస్ఏ,కేఆర్ఎంబీ సభ్యుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్డీఎస్ఏ చైర్మన్ వివేక్ మిట్టల్ నేత్రుత్వంలోని 9 మంది సభ్యుల బృందం జలాశయం భద్రత,ప్లంజుపుల్,గ్యాలరీ,రోప్స్,నీటి నిల్వలు,వినియేగంపై స్థానిక జలశయం నిర్వహణాదికారులను వివరంగా అడిగితెలుసుకున్నారు.ఆనకట్ట క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఎన్డీఎస్ఏ సేఫ్టి వివేక్ మిట్టల్ వారి ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని చెప్పారు.వారితో పాటు సిడబ్ల్యుసి మెంబర్స్, ఎన్డీఎస్ఏ మెంబర్స్ కూడా పరిశీలన చేయడం జరిగిందని అన్నారు.ప్రదానంగా ప్రస్తుతం జలశయం పరిస్థితి ఎలా ఉంది,ఎటువంటి సాంకేతికమైన సమస్యలు ఉన్నాయి తదితర అంశాలపై సమీక్షిచడం జరిగిందని తెలిపారు.ఈక్రమంలోనే చైర్మన్ వివేక్ మిట్టల్ వారు ప్రతిది కూడా చాల వివరంగా కుడిసైడు గల ప్లంజుపుల్ గురించి వివరంగా డిస్కర్షన్ చేయడం జరుగుతుందని వివరించారు.ప్లంజ్‌పూల్ లోతు ఎంత ఉంది,దానికి ఏవిధమైన మెజర్స్ తీసుకుంటున్నారు,దాని అగ్రివేషన్స్ కాకుండా తగ్గించడానికి మీరు గేట్ అపరేషన్స్,ప్రోటో కాల్ ఎలా పాటిస్తున్నారు,అనే అంశాలపై డైరక్షన్స్ ఇవ్వడం,సమీక్షించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా మూడు గ్యాలరీలను కూడా పరిశీలించి వాటిలో సిఫేజ్ ఎలా వస్తుంది దాని ఎలా మిర్ర్ చేస్తున్నారు,గేట్స్ అపరేషన్స్ అనే విషాయాలపై తనీఖీలను చేయడం జరుగుతుందని పేర్కన్నారు.ప్లంజుపూల్ కాని మిగిత రిపేర్‌కు సంబందించి అప్రోచ్ రోడ్డు,అప్రాన్ సిలేండర్స్ రిపేర్స్‌కాని డ్రిప్‌లో పెట్టడం జరిగిందని అక్కడ అందరు పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఈడ్రిప్‌లో కొన్ని ప్రోపోజల్స్ 135 కోట్లకు పెట్టడం జరిగిందని తెలిపారు.నిపుణులు ఇంకా ఏమైన సూచనలు చేస్తే వాటిని కూడా వరల్డ్ బ్యాంకుకు నివేదించడం జరుగుతుందని చెప్పారు.ప్రస్తుతంకు డ్రిప్‌లో పెట్టిన వర్క్స్ గురించి సమీక్షించడం జరిగిందని పేర్కన్నారు.

## "పల్లెల్లో గుభాలిస్తున్న.. నాటుఘాటు ..!"

- మద్యం మత్తులో జోగుతున్న గ్రామీణ యువత
- కొలిమిగుండ్ల మండలంలో ఊపందుకున్న సారా విక్రయాలు
- బెల్ట్ షాపులుగా చిరు దుకాణాలు .. వీధుల్లోనే సారా వ్యాపారం..
- అవుకు మండలంలో తయారీ .. కొలిమిగుండ్లకు దిగుమతి ..



పల్లెలో నాటు ఘాటు గుభాలిస్తోంది. ఫోన్ కొడితే చాలు ఉన్నచోటికే నాటుసారా సరఫరా చేసే స్థాయికి చేరుకొని కొత్త పుంతలు తొక్కుతోంది. ఓ వైపు ముఖ్యమంత్రి పల్లెలో బెల్ట్ షాపులు లేకుండా చేయాలని, దశల వారి మద్యనిషేధమని పెర్కొంటుండగా క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా సాగుతోంది. బెల్ట్ షాపుల కథ దేవుడెరుగు నిషేధిత నాటుసారా ఏరులై పారుతోంది. సారా ప్యాకెట్లు కావాలంటూ ఫోన్ కొడితే డోర్ డెలివరీ చేసే స్థాయికి వచ్చిందంటే పల్లెల్లో పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ఫలితంగా సిరి సంపదలతో తుల తూగాల్సిన పల్లెలు మద్యం మత్తులో జోగుతున్నాయి. చిన్నాపెద్ద అన్న తేడా లేకుండా తక్కువ ధరకు దొరికే గుడుంభా ప్యాకెట్ల గుభాలింపులో మునిగి తేలుతున్నారు. ఫలితంగా గ్రామాల్లో 15సంవత్సరాల చిన్నపాటి యువతను మొదలుకొని 70ఏళ్ళ ముదుసళ్ల వరకు మద్యం మత్తుకు భానిసలై సంసారాలతో పాటు ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు. అంతేకాకుండా బెలుం తదితర గ్రామాల్లో ఈ నాటుసారా మహమ్మారితో పలువురు మృత్యువాత పడిన సంఘటనలు కూడా అనేకం వున్నాయి. కాగా సారా వ్యాపారాన్ని నియంత్రించాల్సిన సంభంధిత అధికారులే విక్రయదారులను వెన్ను తట్టి ప్రొత్సహిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు పోలీసు అధికారులు 'తనిఖీల మాటున వసూళ్ళవేట' కొనసాగిస్తున్నారని పలువురు గ్రామీణ ప్రజలు పెర్కొంటున్నారు.

కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :


• వివరాలు 2లో


## రాష్ట్ర బడ్జెట్ మొత్తం అభూత కల్పన..!

- జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.
- మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** సరైన అంచనాలు లేకుండా బడ్జెట్ కేటాయించారని వాస్తవ ఖర్చుతో పోలిస్తే భారీ వ్యత్యాసం ఉందని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచారీజ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం టిడిపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎంతో నిర్లక్ష్యానికి గురిచేసిందని మైనార్టీలక బడ్జెట్ పేరుతో దగా చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన అంకెలతో గారడీ చేశారన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏవి లేవన్నారు. జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌లో వెయ్యికోట్ల అవినీతి జరిగిందని నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేసి రూ.3 వేల కోట్లు అవినీతి చేశారని జగనన్న విద్యాదీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించారని తెలిపారు. జగన్‌కు సమయం దగ్గరపడిందని రాబోయే ఎన్నికల్లో జగన్ పార్టీని తరిమికొట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి న్యాయవాదులు, నాయకులు, పాల్గొన్నారు.

## నిదులు మావి స్టిక్కర్లు మీవా..

**- వైసిపిపై విరుచుకుపడ్డ అబిరుచి**



**నంద్యాల, పిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథములో 70శాతము నిదులు కేంద్రమునకు సంబందించినవే కాని మా బిజెపి ప్రభుత్వం ఇస్తున్న మా పేరు ఎక్కడ కనిపించకుండా స్టిక్కర్లు అంటించుకుని అది అంతా వైసిపి ప్రభుత్వం చేస్తున్నట్టు పెద్ద బూచీ కనబరుస్తు వారి పేర్లు పెట్టుకుంటున్నారని నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు అన్నారు. గురువారము అయన నంద్యాలపార్లమెంటరీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పలు చెబుతున్న ప్రతి పథకములో కేంద్రము మంజూరు చేసిన నిదులు మాత్రమే ఉన్నాయి తప్ప సొంతంగా ఇక్కడి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ఏ ఒక్కటి లేవని అన్నారు. ఇక్కడ ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతున్న నాడు నేడు పథకమునకు సంబందించి కేంద్రము సర్వ శిక్షాఅబియాన్ పథకము కింద విడుదల చేసిన నిదులేనన్నారు. ఇందులో అదిక బాగము జాతీయ ఉపాది పథకములోని నిదులేనని చెప్పారు. అలాగే ఐసిడియస్ పథకములో చిన్నారులకు, బాలింతలకు, నిదులు కూడా కేంద్రానికి సంబందించినవే అన్నారు. రాష్ట్రం ప్రభుత్వంనిత్యముచెంతో అర్భాటముగా చెప్పుకుంటున్న పించనులు కేంద్రము నుండే వస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం రూ 3000ఇస్తున్న పించనుల్లో కేంద్రము ఇచ్చేది రూ 2000ఉందని చెప్పారు. గతంలో ఇచ్చే 2750లో కూడా కేంద్రము నుండి వచ్చేది రూ 2000ఉందని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇల్లు నిర్మాంచామని చెబుతున్న ఏ ఒక్క ఇంటి నిర్మాణమునకు చివరికు టిడ్కో ఇల్లు కూడా కేంద్రము ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని చెప్పారు. అలాగే అన్నింటికంటే అతి ముఖ్యమైనవి పేద ప్రజలకు....


2లో


## బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ

**- బిటి నాయుడు**



**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప మరోకటి కాదని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. బడ్జెట్‌పై వారు స్పందిస్తు మీడియాతో మాట్లాడుతూ రూ.13 వేల కోట్ల రెవిన్యూ లోటును 44 వేల కోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్తదనం ఏది లేదని ప్రస్తుతం ఏపీ అప్పులు 1158 లక్షల కోట్లరూపాయలని మద్యం బాండ్లు రూ.16 వేల కోట్లు, కార్పొరేషన్ల తనకాలు రూ.94,400 కోట్లు, కార్పొరేషన్ హామిలు రూ.4,10,603 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రూ.95.400 కోట్లు, గత టిడిపి హయాంలో తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు అధికమయ్యాయని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్‌లో మొండిచేయ్యి, సున్నావడ్డీ, పంట రుణాలను రూ.5 లక్షల నుండి రూ.3 లక్షలకు కుదించారన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్లించారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అన్నిరంగాలను నిర్వీర్యం చేసి బడ్జెట్‌లో మాత్రం సత్యదూరమైన అంకెల గారడీ చూపారని అరోపించారు.

## వైయస్సార్సీపీ సోషల్‌మీడియా ఆత్మీయ సమావేశం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** సోషల్‌మీడియా ఆతీ్మయ సమావేశం జిల్లా కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన గురువారం కోడుమూరు సమన్వయకర్త కార్యాలయంలో సోషల్ మీడియా ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా కర్నూలు మేయర్ బి వై రామయ్య, కుడా చైర్మన్ కోడుమూరు సమన్వకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్గి, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డా.ఆదిమూలపు సతీష్ నాయకులు సోషల్‌మీడియా సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ మన ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్తు ప్రత్యర్థులు మనపై చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు ఎదుర్కొని ముందుకెళ్లానని మన ప్రభుత్వం చేస్తున్న ఎన్నో మంచి పథకాలను ఎన్ని మంచి కార్యక్రమాలు చేయబడుతున్నా మన ప్రభుత్వం గురించి వివరిస్తు రాబోయే ఎన్నికల్లో మరింత చురుగ్గా పనిచేస్తు మళ్లీ జగనన్న సిఎంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి, కర్నూలు మండల జడ్పీటిసి ప్రసన్నకుమార్,గూడురు జడ్పీటిసి మౌలాలి, గూడురు కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సి బెళగల్ కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, రాష్ట్ర రైతవిభాగం సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, వెంకయ్యపల్లె ఎల్లమ్మ దేవతా దేవస్థానం చైరమ్న్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్, మధు శేఖర్, జిల్లా స్టూడెట్ యూనియన్ ప్రశాంత్, గౌతమ్, మధుసూదన్ నియోజకవర్గ కో-కన్వీనర్లు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ద్రోహి జగన్ సాగనంపేందుకు బీసీలు సిద్ధమయ్యారు-మాజీ ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**
బీసీల ద్రోహి అవినీతి ముఖ్యమంత్రిని ఇక సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో పర్యటించారు .గ్రామంలోని వీదులల్లో పర్యటించారు .గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు.టీడీపీ ప్రభుత్వం వచ్చేన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జగన్ ప్రభుత్వంలో తీరని అన్యాయం చేశాడని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికలలో ఓటమి భయంతో బీసీల రాగం పాడుతున్నాడని అన్నారు.టీడీపీ బీసీల అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ అని తెలిపారు.వైసీపీ నాయకులకు ఎమ్మిగనూరులో ఓటమి భయం పట్టుకొని బీసీ పాట పాడుతున్నారని ఆయన విమర్శించారు.



టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు చేసే అభివృద్ధి పనులను గురించి వివరించారు.రాష్ట్రం అవినీతి మయం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెకన పడి పోయిందని తెలిపారు.రాష్ట్రంకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్రమలు కూడా తెలంగాణ,తమిళనాడు,కర్నాటక రాష్ట్రలకు వలస పోతున్నారని అన్నారు.రాష్ట్రంలో పాలన ఉన్నదా తేదా అనే విధంగా తమారైందని రైతులకు ఇంత వరకు ఏ లాంటి మేలు చేసే పని చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు.ఇక 2024 ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారు.ఇక టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం,18ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ.1500 నిరుద్యోగులకు నెలకు రూ.3000 ప్రతి గ్రామానికి తాగునీరు, రోడ్డు సమస్య లేకుండా చూస్తామని ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్ ,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు,నూరఅహ్మద్,టి.రమేష్‌నాయుడు,బార తం రహంతుల్లా, హెచ్ కైరవాడి టీడీపీ నాయకులు తిమ్మారెడి , జయరామ్‌గౌడ్, రాజేష్,పెద్దయ్య,విల్సన్,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## “పల్లెల్లో గుభాలిస్తున్న.. నాటుఘాటు ..!”

**(మొదటి పేజీ తరువాయి ) :**
అవుకు మండలంలోని కొండమీద వెలసిన పల్లెలే ప్రధాన కేంద్రంగా తయారవుతున్న నాటుసారా, కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు పెద్ద ఎత్తున సరఫరా అవుతోంది. మండలంలోని వివిధ గ్రామాలలో నాటుసారా ఘాటుగా గుభాలిస్తుండడం, విచ్చల విడిగా బెల్టుషాపుల వలన అసాంఘీక కార్యకలాపాలు పెచ్చుమీరే ప్రమాదం ఏర్పడిందని పలువురు అందోళన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి, కనకాద్రిపల్లె, పెట్నికోట, గోర్విమానుపల్లె, నాయినిపల్లి, మీర్జాపురం, బెలుం, బెలుంశింగవరం, తిమ్మనాయినిపేట తదితర అనేక గ్రామాల్లో నాటు సారా విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా అడిగేవారే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. తాగడానికి నీళ్ళు కరువైనా సారా ప్యాకెట్లకు మాత్రం కొదువలేదని పేర్కొంటున్నారు. ప్రధానంగా పోలీస్‌స్టేషన్ నెలకొని వున్న మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోనే నాటుసారా, బెల్ట్ షాపులు కొనసాగుతున్నా అధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం. కొలిమిగుండ్ల ప్రధాన వీధుల్లోనే నాటుసారా, బెల్ట్ షాపుల విక్రయాలు కొనసాగుతున్నా పట్టించుకోలేదన్న విమర్శలు ప్రజల నుండి పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పలితంగా విచ్చలవిడిగా దొరికే నాటుసారాకు భానిసలైన యువత అసాంఘీక కార్యకలాపాల వైపు మల్లుతూ పెడదోవ పడుతున్నారు. నాటుసారాను అరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. అడపా దడపా తనిఖీలంటూ దాడులు జరిపి మామూళ్ళతో సరిపెట్టుకుంటున్నారే తప్ప కఠినచర్యలు తీసుకొని సారా వ్యాపారాన్ని అరికట్టడంలో విఫలమౌతున్నారని విమర్శిస్తున్నారు. మామూళ్ళు ఇవ్వని వారిపై కేసులు నమోదు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని విమర్శిస్తున్నారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో గుడుంభా వ్యాపారం మూడు పువ్వులు అరుకాయలు అన్నచందంగా సాగుతోంది. ముఖ్యంగా అవుకు మండలంలోని కొండలమీద నెలకొన్న పల్లెల నుండి ప్రతిరోజు వందలాది లీటర్లు నాటుసారా కొలిమిగుండ్ల మండలానికి దిగుమతి అవుతోంది. గతంలో సారా దిగుమతికి గాడిదలను ఉపయోగించే తయారిదారులు నేడు మోటారు సైకిళ్ళపై తరలిస్తుండడం గమనార్హం. ప్రతిరోజు సుమారు 20కి పైగా మోటార్‌సైకిళ్లలో నాటుసారా కొలిమిగుండ్ల మండలానికి దిగుమతి అవుతోందంటే పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థమవుతుంది. వాస్తవానికి ఏడాది క్రితం వరకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలతో నాటుసారా తయారీ, విక్రయాలకు కొద్ది కాలం బ్రేకు పడింది. అయితే కొద్ది రోజుల్లోనే నాటుసారా వ్యాపారం తిరిగి పునః ప్రారంభమైంది. గత ఏడాది కాలంగా మండలంలో నాటుసారా విక్రయాలు రోజురోజుకూ పెరుగుతూనే వున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి నాటుసారా, బెల్ట్ షాపుల నిర్మూలనకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టి గ్రామీణ ప్రజలను సారా మహమ్మారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## నిదులు మావి స్టిక్కర్లు మీవా..

**(మొదటి పేజీ తరువాయి ) :**
అందిస్తున్న రేషన్ బియ్యములో కేంద్రము వాట 30శాతము ఉందని రాష్ట్ర ప్రభుత్వం భరించేది కేవలము ఒక్క శామము అంటు ఒక్క రూపాయ మాత్రమే అన్నారు. కరోనా సమయంలో ఏకంగా పేదలందర్కిఇ ఉచితముగా బియ్యము అందించిన ఘనత కేంద్ర ప్రభుత్వనదే అన్నారు. అలాగే కిసాన్ యోజన పథకము కింద రూ 6000ఇస్తున్నామని దానికి ఈఏడాది నుండి నూ 9000లకు పెంచాలమని చెప్పారు.పొదుపు మహిళలకు అందిస్తున్న స్త్రీశక్తి నిదులు కూడా కేంద్రము నుండే వస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛభారత్ కింద గ్రామీణ ప్రాంతాల్లో మలమూత్ర విసర్జన కింద 7489 గ్రామయల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు అలాగే రాష్ట్రంలో 14605 కమ్యునిటీ శానిటరీ నిర్మాణలుచేపట్టామన్నారు. ఇలా ప్రతి పథకమునకు నిదులు ఇచ్చేది కేంద్రము అయితే ఇక్కడి వైసిపి నాయకులు కేంద్రము పేరు ఎక్కడ చూపించకుండా మెంతో జాగ్రత్తగా వారి స్టిక ర్లు అంటించుకుని తామే చేశామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. అందుకే ఈ ఎన్నికల్లో వీటిని ప్రచార అస్త్రాలుగా ఉపయోగిస్తామని చెప్పారు.రాబోవు ఎన్నికల్లో నంద్యాల బిజేపి అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని గెలుపే లక్ష్యం ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఒక వేళ తెలుగు దేశంతో పొత్తు ఉన్నా నంద్యాల సీటు బిజేపికి కేటాయిస్తారని చెప్పారని చెప్పారు. బిజేపి అందించిన జాబితాలో తాను ముందు వరుసలో ఉన్నానని చెప్పారు.

## నకిలీ కింగులు...

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఈ వ్యవహారంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎవరు ప్రమేయమైన ఉందా అలాగాకుండా బయట వ్యక్తులు చాకచక్యంతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారా తెలుసుకోవాల్సిన విషయం. నకిలీ పట్టాలు, పాసు పుస్తకాలు ఇప్పటికే దాదాపు 50 మందికి అందినట్లు సమాచారం. మరి ఈ వ్యవహారాన్ని ఇలాగే వదిలేస్తే మరికొందరు మోసపోతారు అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. నకిలీ పట్టాలలో వారు సూచిస్తున్న సర్వే నంబర్‌లలో ఇతర పేర్లు ఉన్నాయి. మరి వారి పరిస్థితి ఏమిటి. ఈ విషయం బయటికి తెలిస్తే డబ్బులు చెల్లించిన వారి పరిస్థితి ఏమిటి, రెవన్యూ అధికారులు స్పందించి ఈ సమస్యపై కూపీలాగి విచారణ జరిపి ఇందుకు కారకులైన వారిపై చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## పత్తి సాగులో అధునాతన పద్ధతులతో అధిక దిగుబడులు పొందవచ్చు - ధనలక్ష్మి

**- రైతులు నూతన వ్యవసాయ పద్ధతులు వినియోగించి ఖర్చులు తగ్గించుకోవాలి**
**- ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి**

బనగానపల్లె,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె రహదారిలో గల కృషివిజ్ఞాన కేంద్రం నందు కృషివిజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త,హెడ్ ధనలక్ష్మి అధ్యక్షతన కిసాన్‌మేళా కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార ్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మి మాట్లాడుతూ వర్షాధార పత్తిలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు పై రైతు సదస్సు నిర్వహించి ఈ పద్ధతిలో సాగుచేసి ఉత్పాదకతను పెంచుకుని పత్తి లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు.ఈ విధానంలోని పత్తి దిగుబడుల పై రైతులకు అవగాహన కల్పించారు.కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం నాగపూర్ వారి ఆధ్వర్యంలో ఇదివరకే రైతు పొలాల్లో ఆ విధానంలో స్వల్పకాలిక రకమైన రాసిటోష్ట్ పత్తి విత్తనాలు సాలుకు మధ్యదూరం 90సెంమీటర్లు మరియు మొక్క మొక్కకు మధ్య దూరం 15 సెంటీమీటర్లుగా ఎకరాకు ఐదు ప్యాకెట్ల చొప్పున నందికొట్కూరు డివిజన్‌లో 50 ఎకరాల్లో ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించామని తెలియజేశారు.రేవనూరు గ్రామంలోని నాగేంద్రారెడ్డి ఈ పద్ధతి ద్వారా ఇంత బెట్ట పరిస్థితుల్లో సైతం ఎకరాకు ఆరు క్వింటాళ్ల దిగుబడి సాధించారని తెలియజేశారు.అలాగే నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన పురుగు మందుల వినియోగం తగ్గించి ఖర్చులు తగ్గించాలని ఆయన సూచించారు. వర్షాధార రైతులందరూ తప్పకుండా అధిక సాంద్ర పద్ధతిలో పత్తి సాగుచేసి అధిక దిగుబడులు పొంది పత్తి సాగు లాభసాటిగా మార్చుకోవాలని వారు సూచించారు ఈ కార ్యక్రమంలో సి.వి.భరత్‌కుమార్‌రెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీమతి వరలక్ష్మి,ఆత్మ పీడీ సరళమ్మ,ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్,డాట్ సెంటర్,నంద్యాల ఏడీఏలు,ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు,కేవీకే శాస్త్రవేత్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయం వ్యాపారము కాకూడదు-సేవ కావాలి



**నంద్యాల, పిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి :** రాజీయం ఒక వ్యాపారములాగా కాకూడదని సేవగా ఉండాలని కాంగ్రెస్ పార్టి నంద్యాల కాంగ్రెస్ పార్టిసీనియర్ నాయకులు గోళ్ల రాజేంద్రప్రసాదు అన్నారు. బుదవారము అయన తన నివాసములో విలేకర్లతో ముచ్చటించారు ఈసందర్బముగా అయయ మాట్లాడు ప్రస్తుతము రాజకీయాలు చాలా చీప్‌గా మారాయన్నారు. రాజకీయాల్లో చెత్తచెదారము చాల ఖపేరుకు పోయిందని అన్నారు.అలాగే డ్రైనేజి వ్యవస్థగా తయారైందన్నారు. ఇంత పెద్ద పాలనా యంత్రాంగము ఉన్నా నంద్యాలపట్టణంలో దోమలు విపరీతముగా పెరిగి పోతున్నాయని చెప్పారు. ఒక్కప్పుడు కుక్కలు పందుల బెడద అని చెప్పుకునే వాళ్లం ఇపుడు దోమల గురించి చర్చించుకోవల్సిన పరిస్థితి రావడము అశ్యర్యాన్ని కలిగిస్తుంది.తాను త్వరలో కాంగ్రెస్ పార్టిలో క్రియాశీలకంగా పని చేయనున్నట్లు ప్రకటించారు. 1998 నుండి కాంగ్రెస్ పార్టిలో ఉన్నానని అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వైసిపి,తెలుగు దేశం పార్టిల నాయకులు టికెట్ల పైనున్న శ్రద్ద,మమకారము పట్టణంలోఉన్న సమస్యలపై లేదన్నారు.కాంగ్రెస్ అదిష్టానము నంద్యాల అసెంబ్లీ సీటు తనకు కేటాయిస్తే పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నానని చెప్పారు. రాజకీయాలు అంటే వ్యాపారముకాకూడదని ప్రజలకు సేవ చేయాలన్నారు.కరోనా సమయంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విదముగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుంటూరు, నెల్లూరు.విజయవాడ, అత్మకూరు చెంచు గూడెలల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టడముతో పాటు ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. త్వరలోనే పట్టణంలోని చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు రజికులకు ఇ స్త్రీ పట్టెలు పంపిణీ చేయనున్నట్లు గోళ్ల రాజేంద్రప్రసాదు చెప్పారు. కాంగ్రెస్ పార్టిఅయితేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వగలుగుతుందని అలాగే జాతీయ కాంగ్రెస్ పార్టి అయితేనే దేశంలో మతతత్వం లౌకికతత్వం వెల్లి విరుపోతుందని తన అశాబావాన్ని వ్యక్తం చేశారు.

## జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** జన్మనిచ్చిన తండ్రి తన రక్తం పంచుకుపుట్టిన కుమారుడు మృతి చెందారన్న విషాదాన్ని తట్టుకోలేక జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న అత్యంత విషాదకర సంఘటన బెలుం గ్రామంలోని ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన కంబయ్య(33) తండ్రి,కుమారుడు గత నెల రోజుల వ్యవధిలోనే మృతి చెందడంతో తీవ్ర విషాదంలో మునిగిపోయిన కంబయ్య ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.అనతి కాలంలోనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.పోలీసుల కథనం మేరకు కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసి కంబయ్య ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కొలిగుండ్ల సీఐ గోపినాథ్ పేర్కొన్నారు.గ్రామానికి చెందిన కంబయ్య ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దరా ్యప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## జయప్రదం చేయండి

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** ఈనెల 10వ తేది ఎస్టీయు జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జయప్రదం చేయాలని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికే జనార్ధన్‌లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, హెచ్ తిమ మ్మన్న, ఆర్థిక కార్యదర్శి ఎంవిఎస్ఎన్ ప్రసాద్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ జి నాగేశ్వర్‌రావులు హాజరవుతారన్నారు. సమావేశంలో పిఆర్సీ, డిఎ, సరెండర్ లీవులు, జడ్పిఎఫ్, ఎపీజిఎల్ఐ బకాయిలు, మధ్యంతర భృతి, విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్ని మండల, పురపాలక, నగర పాలక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో హాజరయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను వేగవంతం చేయాలి

**కొత్తపల్లి,పిబ్రవరి 8,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను వేగవంతం చేయాలని జిల్లా రిజిస్టర్ చెన్నకేశవరెడ్డి అన్నారు.ఆయన గురువారం మండలంలోని ముసలిమడుగు,గుమ్మడాపురం,శివపురం,గోకవరం,నందికుంట గ్రామ సచివాలయాలతో పాటు కొత్తపల్లి గ్రామ సచివాలయాలలో జరుగుతున్న జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాలల్లో సాంకేతిక లోపం కారణంగా జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియ నిలిచిపోయిందన్నారు.ఆ సమస్యను తొలగించేందుకు సిబ్బందితో కలిసి అన్ని సచివాలయాలు సందర్శించి సమస్యను పరిష్కారం చేశామన్నారు.ప్రస్తుతం జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియ అన్ని సచివాలయాలలో ప్రారంభంమయిందన్నారు.కావున జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియను వేగవంతం చేయాలని అయాగ్రామాల పంచాయతి కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ ఆదినారాయణ,ఎంపీడీఓ జవహర్ బాబు,వైకాపా మాజీ మండల ఉపాధ్యక్షులు మహబుబ్ భాష,అయా గ్రామాల వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగిన అహోబిలం నార సింహ్మూడి పార్వేట ఉత్సవం

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలో గురువారం అహోబిలం శ్రీనార సింహుడి పార్వేట ఉత్సవ పల్లకీలో ఉత్సవ మూర్తులు పాతబస్టాండ్, కృష్ణారెడ్డి, టిబి రోడ్డులోని ప్రతాప్ టాకీస్, సోముల పెద్దసుబ్బారెడ్డి మద్దిలేటిరెడ్డి, నుగ్గు కృష్ణమయ్య, భూమా నాగిరెడ్డి గోడౌన్, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, చాటకొండ సాంబయ్య అయిల్ బంకు, కోర్టు, భూమా నాగిరెడ్డి కొత్త ఇల్లు, వాల్మీకి లింగన్న తెలుపులపై ఊరేగారు. తలుపుదారులు ఉత్సవ మూర్తులకు ప్రతే ్యక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. భూమా నాగిరెడ్డి నివాసం తెలుపు వద్దకు పార్వేట ఉత్సవ పల్ల ్కీ రాగానే మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రామ్‌లు ఘనస్వాగతం పల్లకీని తమ భూజాలపై మోసుకొని ఇంటిలోకి తీసుకెళ్లారు. అయా తెలుపుల కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే బిసిలకు న్యాయం



**పత్తికొండ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ హయాంలోనే బిసిలకు న్యాయం జరిగిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్ జ కెఈ శ్యాంబాబు అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో బిసి జయహో కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ బిసిలను చైతన్యవంతం చేసి రాజకీయాలలోకి తీసుకొచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ బిసిల అభివృద్దికి కృషి చేసిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిసిలపైన దాడులు,దౌర్జన్యాలు జరుగుతున్నా యన్నారు. బిసిలను మోసం చేసేందుకు సిఎం జగన్ ప్రభుత్వం కార్పొరేషన్‌ల పేరుతో పదవులను ఇచ్చి బిసిలపై పెత్తనం చేస్తున్నారన్నారు. ఏ కార్పొరేషన్‌కైనా నిధులు సమకూర్చారా అని ప్రశ్నించారు. వైసిపి బిసిలను సర్వనాశనం చేసిందన్నారు. తెదేపా హయాంలోనే బిసిలకు న్యాయం జరుగుతుందని కావున రానున్న ఎన్నికల్లో తెదేపా గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్,తిరుపాల్‌నాయుడు,రామానాయుడు,ఈరమ్మ, సుధాకర్,గోవిందు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ఆలూరు అభివృద్ధి సాధ్యం

**ఆలూరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఆలూరు నియోజకవర్గ ఇంచార్ జ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ నందు ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ షర్మిలరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్,కరెంటు గోవిందు,శ్రీరాములు,రాజు,వీరాంజనేయులు తదితరులున్నారు.

## భారత్ ఆట..దాల్ పంపిణీ ప్రారంభం..

**ఆదోని,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులను భారత్ బ్రాండ్ పేరుతో గోధుమపిండి,శనగ బ్యాళ్లు ఆదోని మార్కెట్‌యార్డులోని కెడిసిఎంఎస్ కేంద్రంలో అమ్మకాలను గురువారం బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్,పట్టణ అధ్యక్షుడు సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలనే సంకల్పంతో సబ్సీడీతో నిత్యావసర సరుకులను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాల ప్రజలు పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారని వారికి ఉపశమనం కలిగించేందుకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిఎంఎస్ మేనేజర్ ప్రకాష్‌రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్,జిల్లా అధికార ప్రతినిధి విజయకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు మహదేవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి దేవేంద్రకుమార్,కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని రిలే నిరాహార దీక్ష

**ఆస్పరి,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**
మండలంలోని గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాలని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గురువారం రెండోరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక బస్టాండ్ వద్ద చేపడుతున్న నిరాహార దీక్షలో తెదేపా ఎంపిటిసిలు తంగరడోన నరసప్ప,హలిగేర రహంతుల్లా,బనవనూరు ప్రభావతమ్మ,తొగలగల్లు సర్పంచ్ అంజినయ్యలు మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆస్పరి మండలంలోని 33 గ్రామాలున్నాయన్నారు. ఈ ఆస్పరి మండలానికి పత్తికొండ మండలం పందికోన జలాశయం నుంచి తాగు,సాగునీరందించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల కోసమే నిరాహార దీక్ష చేస్తున్నామని తెలిపారు. అలాగే మండలంలో పాడైపోయిన లింకురోడ్లకు నిధులు మంజూరు చేసి రోడ్డు వేయాలన్నారు. గ్రామాల్లో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. వలసలు వెళ్లకుండ గ్రామాల్లో పని కల్పించి సరైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేయకుండ తక్షణమే విడుదల చేయాలన్నారు. వైసిపి హయాంలో గ్రామాల అభివృద్ధి శూన్యమన్నారు. ఈ దీక్షకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,నాయకులు శ్రీనివాసగౌడ్, హనుమంతరెడ్డి ,రాజ్ కుమార్,హనుమేష్,వీరేష్‌లు మద్దతు తెలిపారు.

## తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి



**గోనెగండ్ల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఈ ఎడాది వేసవి రాక ముందే గ్రామాల్లో తాగునీటి సమస్య తీ ్రమవుతుంది. అధికారులు స్పందించి తాగునీరు సమస్య రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసీలు కోరారు.గురువారం ఎంపీడీవో సమావేశభవనం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంకు ఎంపీపీ నసూరుద్దీన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్బంగా పర్పంచ్‌లు తమ గ్రామాల్లో నెల కొన్న తాగునీటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామ పంచాయతీల దగ్గర నిధులు లేక పోవడంతో గ్రామాభివృద్ధి పనులు చేయలేక పోతున్నామని గ్రామంలోని ప్రజలలో చులకన అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.అలాగే పలు గ్రామాల్లో జలజీవన్‌మిషన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.గ్రామాలకు జలజీవన్‌మిషన్ పథకం కింద రూ.35 కోట్లు నిధులు విడుదల అయ్యాయి.ప్రతి ఇంటికి ఉచిత కోళాయి ఇస్తామని తెలిపారు.ఏపీఎం మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలను సాగు చేసుకుంటే ప్రభుత్వం సబ్సీడీ ఇస్తుందని తెలిపారు.అలాగే మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా గుర్తించడంతో ఉపాధిపనులు ప్రతి కూలీకి 100 రోజుల పని దినాల నుంచి 150 రోజులు పెంచిందని ఆయన తెలిపారు.ఎంఈవో రామాంజినేయులు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నాడు- నేడు పనులు జరుగుతున్నాయన్నారు.పలు శాఖ అధికారులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోనిబాయి,ఈవోఆర్ డి నాగేష్,ఎంపీటీసీలు,సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను కేవలం ఓటు యంత్రాలుగా మాత్రమే వినియోగించుకుంటున్నారు

**ఆదోని,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త**
వాల్మీకి బోయలను రాజకీయ పార్టీలన్నీ కూడా మోసగిస్తున్నాయని,వాల్మీకి బోయలను కేవలం ఓటు వేసే యంత్రాలుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని వాల్మీకి బోయ సంఘం నాయకులు డాక్టర్ పార్థసారధి అన్నారు. గురువారం ప్రభుత్వానికి హెచ్చరికగా నిరసనగా మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వాల్మీకి న్యాయ మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70సం॥లుగా వాల్మీకి బోయల జీవితాలలో అన్ని పార్టీలు కూడా మట్టి కొడుతూ వస్తున్నాయన్నారు. వాల్మీకి బోయ జాతి దేశ నలుమూలన ఎస్‌సి,ఎస్‌టి రిజర్వేషన్ పొందుతున్నటువంటి వాల్మీకి బోయ జాతి ఏపిలో ఉమ్మడి 13జిల్లాల్లో ఐదు జిల్లాల్లో ఎస్‌టి రిజర్వేషన్ పొందుతూ మిగతా ఉమ్మడి 8జిల్లాల్లో బిసిలుగా జీవిస్తున్నారన్నారు. వాల్మీకులు అభివృద్ధి చెందకుండ అణగతొక్కే విధంగా రాజకీయాలు చేస్తూ నాయకులు రాజకీయ లబ్ది పొందుతున్నారన్నారు. వాల్మీకుల జీవితాల్లో మార్పు రావాలన్నా భవిష్యత్తు బాగుండాలన్నా అన్ని రంగాల్లో ముందుండాలంటే ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు గణేకల్ పరమేష్,వాల్మీకి సాయిప్రసాద్,ఉషా,రాజు, సీతారామయ్య, ఈశ్వర్, మల్లికార్జున,మహదేవ్ తదితరులున్నారు.

## రూ.8కోట్లతో లక్ష్మినరసింహస్వామి పునర్నిర్మాణ పనులు

**– వేగవంతంగా పనులు – రామ్‌కో యూనిట్ హెడ్ నాగరాజు**

**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్ల లక్ష్మినృసింహ కొండ మీద వెలసిన పురాతన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు రామ్‌కో పరిశ్రమ యూనిట్‌హెడ్ రెడ్డి నాగరాజు వెల్లడించారు.గురువారం రూ.8కోట్ల నిధులతో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులను రామ్‌కో యూనిట్‌హెడ్ రెడ్డి నాగరాజు,పరిశ్రమ ప్రెసిడెంట్ అడ్మిన్ రామరాజు,జనరల్ మేనేజర్ రవికుమార్ తదితరులు పరిశీలించారు.గ్రామ పెద్దల విజ్ఞప్తి మేరకు పురావస్తుశాఖ అనుమతితో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు.త్వరలోనే ఆలయ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.ఆలయ గాలిగోపురం,ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలు,ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి తదితర అన్ని రకాల పనులను పూర్తి చేస్తామన్నారు.ప్రసిద్ధ శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం అవసరమైతే యాజమాన్యం మరిన్ని నిధులు వెచ్చించి పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అంతేకాకుండా కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ,ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం సీసీ రోడ్డు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర పనులను ఇప్పటికే పూర్తి చేశామని యూనిట్‌హెడ్ రెడ్డి నాగరాజు పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యంతో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాటు,సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ పేరం రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా గోళ్ల రాజేంద్రప్రసాదు దరఖాస్తు



**నంద్యాల,పిబ్రవరి 8,ప్రభతవార్త ప్రతినిధి :** నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీ అభ్యర్థిగోళ్ల రాజేంద్రప్రసాదు కోదండరామాయం దేవాలయంలో పూజలు చేసి దరఖాస్తు చేశారు.కాంగ్రెస్ పార్టి అనవాయితీ ప్రకారము ఎవరైన ఎన్నికల్లో పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అందులో బాగంగా నంద్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోళ్ల రాజేంద్రప్రసాదు దేవాలయంలో పూజలు చేసి అనంతరము దరఖాస్తు చేశారు.ఈసందర్బముగా అయన మాట్లాడుతూ రాజకీయాల్లో మకులమతాలకు అతీతంగా ఎవరైన ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశము ఉందని చెప్పారు.

## ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు



**కోవెలకుంట్ల,పిబ్రవరి 8,ప్రభతవార్త :** గ్రామాల్లో ఘర్షనకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని సిఐ జయచంద్ర హెచ్చరించారు. గురువారము ప్యాక్షన్ గ్రామమైన భీమునిపాడులో ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరుగాలనే నినాదములో అవగాహణ సదస్సు భీమునిపాడులో సిఐ జయచంద్ర అధ్యక్షతన నిర్వహించారు ఈసందర్బముగా అయన మాట్లాడుతు రాబోవు ఎన్నికల నేపద్యమలో ఇక్కడ ప్రశాంత వాతావరణము కోసం అవగాహణ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎలాంటి ఘర్షనలు లేకుండా అందరు ప్రశాంతముగా ఉంటాలని కోరారు. కార్యక్రమంలో యస్ఐ వరప్రసాదు సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డీపీవో

**బనగానపల్లె,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డీపీవో మంజులవాణి ఆకస్మికంగా బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె,పాతపాడు తదితర సచివాలయాలను తనిఖీచేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే మండలంలోని జోలాపురం గ్రామంలో కాలనీవాసులు తిరిగే రహదారిని అక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు ఆ ఇంటిని పరిశీలించి స్థలానికి సంబంధించిన ఒరిజనల్ పత్రాలను చూపించాలని సంబంధిత ఇంటి యజమానికి డీపీవో సూచించారు.అలాగే సంబంధిత అధికారులకు పత్రాలను పరిశీలించి స్థలం కొలతలువేసి ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని సూచించారు.డీపీవో వెంట మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య,యాగంటిపల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి,బండి బ్రహ్మానందరెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ రైతు పొలాన్ని పరిశీలించిన డీపీఎం

**బనగానపల్లె,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో ప్రకృతి వ ్యవసాయ రైతు శాస్త్రవేత్త పరమేశ్వరరెడ్డి పొలాన్ని నంద్యాల డీపీఎం నరేంద్రారెడ్డి,ఎంఎఫ్ఏ సునందలు పరిశీలించారు.ప్రకృతి వ ్యవసాయం ద్వారా పంటలు నిరంతరాయంగా సంవత్సరం పొడవునా భూమిని కప్పి ఉంచి ఆదాయం వచ్చే విధంగా చేయాలన్నారు.రైతు పొలంలో వివిధ రకాల పంట మొక్కలు ఉండడం చూసి డీపీఎం రైతు పరమేశ్వరరెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మెంటర్ మోడల్ మేకర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టైర్ల దొంగతనంపై కేసు నమోదు

**క్రిష్ణగిరి,ఫిబ్రవరి8, ప్రభాతవార్త :** మండల పరిదిలోని కంభాలపాడు గ్రామ సమీపంలో ఉన్న మినరల్ వాటర్‌ప్లాంట్ దగ్గర ఉన్నటువంటి త్రాగునీటి సరాఫరా చేస్తున్న నీటి వాటర్ ట్యాంకుల 3 ట్రాక్టర్ల సంభం దించిన 6టైర్లను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినారని ఆర్.డబ్యూ.యస్ ఏ.ఇ హరినాథ్ గురువారం పిర్యాదు చేశారు.వారిచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చే సుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## అక్రమ గంజాయి సాగుపై పోలీసులు దాడులు



హాలహర్వి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని సిరిధర హాల్ గ్రామంలో అక్రమంగా గంజాయి సాగు జరుగు తుందని సమాచారం తెలుసుకున్న పోలీసులు సిబ్బందితో గంజాయి సాగుపై దాడులు నిర్వ హించి సాగు చేసిన 60 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

## టిడిపి టికెట్టు ఆశిస్తున్న డాక్టర్ బోరెల్లి నిర్మిలాదేవి



నందికొట్కూరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: నందికొట్కూరు అసెంబ్లీ రిజర్వ్ స్థానం నుండి తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసే ఆశావహుల సంఖ్య పెరిగిపోతుండడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. నియోజకవర్గంలోని మిడుతూరు మండలం నాగలూటి గ్రామానికి చెందిన డాక్టర్ బోరెల్లి నిర్మలాదేవి నందికొట్కూరు అసెంబ్లీ నుండి పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని గురువారం అమరావతిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడును కలసి విజ్ఞప్తి చేసినట్లుగా ఆమె తెలిపారు. పార్టీ అధ్యక్షులు సానుకూలంగా స్పందించారని అన్ని పరిశీలిస్తామని తెలిపారన్నారు. నియోజకవర్గంలో తమ కుటుంబానికి మంచి సత్‌సంభంధాలు ఉన్నాయని, ఉన్నత విద్యావంతుల వేదిక కుటుం బమని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఈమె వరంగల్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో కాకతయ మెడికల్ కాలేజి నందు సీనియర్ ప్రొపెసర్‌గా పని చేస్తున్నారు. చంద్రబాబు విజన, నారా లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని కల్పిస్తున్న తీరు నచ్చి పార్టీ తరుపున సేవ చేయుటకు నిర్ణయించుకున్నామని, రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నామని ఆమె తెలిపారు.

## రైతు పొలాన్ని పరిశీలించిన డిఎస్పి

:-న్యాయం చేస్తామని రైతుకు హామీ



సొళహళ్ళి(మంత్రాలయం),ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సొళహళ్ళి గ్రామానికి చెందిన మహాలక్ష్మి పొలాన్ని డిఎస్పి సీతారామయ్య గురువారం పరిశీలించారు.వివరాల మేరకు జూన్ 29వ తారీఖు 2023 సం.లో స.నం 19-బి1ఏలో ఉన్న 2.89ఎకరముల పొలంలో మహాలక్ష్మి పనులు చేసుకుంటుండగా గ్రామానికి చెందిన బోయ వీరేష్ తన ట్రాక్టర్‌తో అక్రమంగా తమ పొలంలోకి దౌర్జ న్యంగా ప్రవేశించి మమ్మును కులంపేరుతో దూషిస్తూ పొలంలో రాళ్ళుపాతి పొలాన్ని ఆక్రమంచుకోవడానికి ప్రయత్నించాడు.అయితే రైతు మహాలక్ష్మి బోయ వీరేష్‌తో పాటు వచ్చిన సుమారు 16 మందిపై ప్రతిఘటించింది.మరుసటి రోజు మహాలక్ష్మి మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.అయితే మాధవరం ఎస్ఐ కేసు నమోదు చేయకపోవడంతో కర్నూలులో ఉన్న ఎస్సి,ఎస్టి సెల్ ప్రత్యేక కోర్టును ఆశ్రయించింది.అయితే ప్రత్యేక కోర్టు ఆదేశాలతో గత నాలుగురోజుల క్రితం బోయ వీరేష్‌పై ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేయగా మిగిలిన 16 మందిపై కేసు నమోదు చేసినట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలియజేశారు.ఇందులో భాగంగా డిఎస్పి సీతారామయ్య వీరేష్‌తో పాటు అందరినీ ఎమ్మిగనూరులో విచారణ చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతు మహాలక్ష్మి పొలాన్ని సొళహళ్ళి గ్రామంలో పరిశీలించారు.తప్పకుండా మీకు న్యాయం చేస్తామని డిఎస్పి రైతుకు హామీ ఇచ్చారు.

## నేడు జొన్నగిరికి పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు రాక



తుగ్గలి,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : మండల పరిధిలోని జొన్నగిరి గ్రామానికి నేడు పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు వస్తు న్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్య క్షుడు వెంకట్రాముడు చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా గురు వారం వారు మాట్లాడుతూ జొన్నగిరి గ్రామంలో ఉదయం 7గం టలకు చేపట్టబోయే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కెఈ శ్యాంబాబు పాల్గొని గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మోసాల ను,యువతకు చేసిన దగాను వివరిస్తూ తెలుగుదేశం అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమాభివృద్ధికి చేపట్టబోయే పథకాలను బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేస్తారన్నారు. దీంతో టిడిపి పార్టీ అభిమానులు,సానుభూ తిపరులు,నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రైతులకు రుణమాఫీ చేయాలి

పత్తికొండ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : రైతులకు రుణమాఫీ చేయా లని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,జిల్లా ఉపా ధ్యక్షులు డి రాజాసాహెబ్‌లు అన్నారు. గురువారం ఏపి రైతు సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక చదువుల రామయ్య భవనం నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ప్రదర్శన అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తీసుకున్న అన్ని బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని రైతులు పంట వేసి నష్టపోయిన వారికి నష్ట పరిహారం వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్,రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు ఉమాపతి,సిపిఐ రైతుసంఘం నాయకులు కారన్న,గురుదాసు,సుల్తాన్,నాగరాజు, కృష్ణమూర్తి, అంజయ్య, ఉరుకుంద,రంగన్న,రామాంజనేయులు,నెట్టికంటయ్య,కండప్ప,భ వాపేష్,హోతూరప్ప తదితరులున్నారు.

# గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు..

:- గ్రామాల్లో నీరు దొరకవేమో కానీ.. మద్యం యేరులైపారుతోంది..!

:- గ్రామాల వైపు కన్నెత్తి చూడని పోలీస్, ఎక్సైజ్ అధికారులు

:- మామూళ్ల మత్తులో తూగుతున్నట్లు ఆరోపణ



ఆదోని రూరల్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ఎన్నికల కమీషన్ గ్రామాల్లో అవాంచనీయ సంఘటనలు జరిగే గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి బైండోవర్ కేసులను నమోదు చేయాలని జిల్లా స్థాయి అధికారులు కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు ఎన్నికలకు రంగం సిద్ధమవుతుంటే అలాంటి సమయంలో గ్రామాల్లో మాత్రం విచ్చలవిడిగా బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యాన్ని విక్రయిస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం నిర్వహించుకుంటూ వారి జేబులను నింపుకుంటున్నారు. ఈ విధంగా గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు నిర్వహించడం వలన గ్రామాల్లో ఎన్నికల సమయంలో గొడవలు జరిగే సందర్భాలు కూడా ఏర్పడుతున్నాయని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. పోలీస్,ఎక్సైజ్ అధికారులు మాత్రం గ్రామాల వైపు చూడకుండ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విధంగా ఉండడం వల్ల పోలీసులపై గ్రామాల్లో పలు అనుమానాలకు దారి తీస్తుంది. పోలీసులు మామూళ్ల మత్తులో తూగుతున్నారేమో అని పలు గ్రామాల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేసవికాలం ప్రారంభమవుతున్న సమయంలో కొన్ని గ్రామాల్లో నీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కానీ గ్రామాల్లో మాత్రం మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుతుందని గ్రామాల్లో నీరే కరువు..మద్యం మాత్రం యేరులై పారుతుందని మహిళలు,ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులకు ఏకంగా మద్యం దుకాణం నుంచే మద్యం సరఫరా అవుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో తూగుతుండడంతో వైన్ షాపులో నుంచి బెల్ట్ షాపులకు మద్యం విచ్చలవిడిగా సరఫరా అవుతుందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొన్ని స్టేషన్ల పోలీసులు మాత్రం నామకావాసిగా కొందరిపైన మాత్రం కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాబాలు ఏకంగా బార్లను తలపిస్తూ కర్ణాటక మద్యంను విక్రయిస్తున్నారని,కొన్ని చికెన్ సెంటర్లలో కూడా మందుబాబులు బార్లలో మాదిరిగా మద్యం సేవిస్తున్నారని ఇంత జరుగుతున్నా పోలీసు అధికారులు మాత్రం వారిపై చర్యలు తీసుకోకుండ నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయించడం వల్ల గ్రామాల్లో గొడవలు జరిగే ప్రమాదం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా పోలీస్ అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి బెల్ట్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి..

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించండి



- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ వినతి
- రాష్ట్రపతి భవన్‌లో ఎస్సీ వర్గీకరణ కమిటీతో భేటీ అయిన మందాకృష్ణ మాదిగ

ఆదోనిలీగల్, ఫిబ్రవరి08, ప్రభాతవార్త; కేంద్ర ప్రభుత్వం రాజీవ్‌గోబా నేతృత్వంలో నియమించిన ఎస్సీ వర్గీకరణ కమిటీ మందాకృష్ణతో రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యింది. ఈ కమిటీ ముందు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రక్రియ మీద మందాకృష్ణ మాదిగ అద్భుతమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాదిగ మరియు ఉప కులాలకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర క్యాబినేట్ సెక్రటరీ రాజీవ్‌గోబా నేతృత్వంలో న్యాయశాఖ, హోంశాఖ, సామాజిక న్యాయశశాఖ, గిరిజనశాఖ సెక్రటరీలతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత మీద కసరత్తులు చేస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఈ కమిటీ ఒకసారి సమావేశమయ్యింది. దానికి కొనసాగింపుగా ఈ కమిటీ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రక్రియ మీద మరింత ముందుకు సాగడం కోసం చర్చ జరపడానికి మందాకృష్ణ మాదిగని రాష్ట్రపతి భవన్‌లో సమావేశానికి ఆహ్వానించింది.వారి ఆహ్వానం మేరకు మందాకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు, డా.మున్నంగి నాగరాజు మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు వి.వెంకటరత్నం, సీనియర్ న్యాయవాది మట్ట జయకర్, కర్ణాటక ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు శంకరప్ప, కె.జగదీష్‌లను వెంట పెట్టుకొని ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్ యొక్క నేపథ్యాన్ని, ప్రాముఖ్యతను, అనివార్యతను, 30 యేళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని, వివిధ రాష్ట్రాల్లోని ప్రజల ఆకాంక్షను, మాదిగ, ఉప కులాల ఆవేదనను మందాకృష్ణ మాదిగ కమిటీ ముందు అద్భుతగా ఆవిష్కరించారు. మందాకృష్ణమాదిగ ఇచ్చిన ప్రజెంటేషన్ పట్ల కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. చివరగా ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రక్రియను పూర్తి చేయాలని రాజీవ్‌గోబా కమిటీకి మందాకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ ప్రస్థానంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సమావేశమని ఆయన చెప్పారు.

## పిట్టకథల మంత్రి అంకెల గారెడీ



కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: అప్పులతోనే రాష్ట్రాన్ని నడిపించాలనే ప్రణాళికతోనే రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అంకెల గారడీ అని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ మసిపూసి మారేడుకాయ చేశారని రూ.13 వేల కోట్ల రెవిన్యూ లోటుకు 44 వేల కోట్లుగా రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్తదనం ఏది లేదని ప్రస్తుతం ఏపీ అప్పులు 1158 లక్షల కోట్లరూపాయలని మద్యం బాండ్లు రూ.16 వేల కోట్లు, కార్పొరేషన్ల తనకాలు రూ.94,400 కోట్లు, కార్పొరేషన్ హామిలు రూ.4,10,603 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రూ.95.400 కోట్లు, గత టిడిపి హయాంలో తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు అధికమయ్యాయని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. జగన్ పాలనలో ఎటుచూసినా దోపిడి మాత్రమే కనిపిస్తోంది. విద్యార్థులకిచ్చే ట్యాబ్‌లలో వేయ్యికోట్లు అవినీతి, నాడు నేడు పేరుతో రూ.3 వేల కోట్ల దోపిడి జగనన్న విద్యాదీవెనలో 7 లక్షల మంది విద్యార్థులకు కోత విధింపు,మత్స్యకారుల కడుపు కొట్టారని పేర్కొన్నారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తుందని ఈనాసిరకం మద్యంతో 30 వేల మంది ఇప్పటికే చనిపోయారని, అనేక మంది అనేక రోగాలబారిన పద్దారని ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీగైరీకేదారాధ్ దేవాలయానికి రూ లక్ష116 విరాళం



నంద్యాల, పిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి : సమాజములో ఉన్న ప్రతి మనిషి ప్రశాంత జీవితము గడుపాలంటే దేవాలయాలు ప్రతి రూపాలని అలాగే ప్రజలందరికి దేవుడి కృప కలుగాలని బిజేపినంద్యాల అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మధు అన్నారు. నంద్యాల మండలంలోని రైతు నగరులో నిర్మాణము చేస్తున్న శ్రీగైరీ కేదార్నాధ్ దేవాలయానికి తన వంతు సహాయంగ ఖరూ లక్ష 116 నగదును గురువారు నంద్యాల బిజేపిఅభ్యర్థి అబిరుచి మదు అందించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ హిమాలయ పర్వతాలో వున్న కేదర్నాథ్ గుడిని సందర్శించాలంటే ఖర్చుతే కూడుకున్న పని అన్నారు.శివయ్య అనుగ్రహము ఉన్న వారికి అ స్వామి వారే మన వద్దకు వస్తారనే పెద్దలు చెప్పిన మాటలు అక్షరసత్యాలుగా నిలుస్తాయి.అన్నందుకు ఈ గుడి నిర్మాణమే నిదర్శణము అన్నారు. రైతు నగరులో గుడి నిర్మాణముచేస్తున్నారని తెలుసుకుని తన వంతు సహాయంఅందించానని చెప్పారు. సమాజములో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని అన్నారు. మనిసి ప్రశాంత జీవితానికి దేవాలయాల్లో దేవుడిని దర్శించుకుంటే మనస్సుకు ఎంతో ప్రశాంతత లబిస్తుందన్నారు. దేవిని చల్లని చూపు నంద్యాల ప్రజలందిరిపై ఉండాలని కోరారు.

## విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు

-కుష్టువ్యాధి నయం అయ్యేరోగం భయంచెందాల్సిన అవసరం లేదు



నంద్యాల విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: కుష్టువ్యాధి నయం అయ్యే రోగమని దానిపై అందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు వైద్య అధికారి డా.ఎం శారదాబాయి, డిఎన్ఎంఒ డా.చంద్రశేఖర్‌లు పేర్కొన్నారు. గురువారం జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కెజిబివి విద్యార్థులకు వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. మదర్‌సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడిద రామారావు, వరల్డ్ విజన్ ప్రాజెక్టు ఆఫీసర్ తిరుపతిరావు, నాగేశ్వర్‌రావుల అధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. వక్షోత్సవాల సందర ్భంగా ఈకార్య క్రమాన్ని స్వచ్చంద సంస్థలు జయప్రదం చేయాలని సూచించారు. ఈవ్యాధిపట్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించి వారిని మహిళా వైద్యులచేత పరీక్షించారు. అనంతరం వారికి ఈ వా ్యధిపట్ల పోటీపరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు డా.రమ్య, విజయ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంవి రమణ, రమాదేవి, కస్తూరిబా ప్రిన్సిపాల్ హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

## సుండిపెంట వాసులు తేదేపాలో చేరిక



శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి08,ప్రభాతవార్త : బాబు ష్యూరిటీ భవిషత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో గురువారంనాడు శ్రీశైలం నియేజకవర్గం మాజీ ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి సుండిపెంట గ్రామంలో పర్యటించారు.ఈక్రమంలోనే మటన్ మార్కట్ సమీపంలో అధికారపార్టి వైసిపిని వీడి సీనియర్ నాయకురాలు,వైసిపి శ్రీశైలం మండలం వికలాంగుల సంఘం అధ్యక్షరాలు జహనాబీ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బుడ్డారాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టిలో చేరారు.వారిని టిడిపి పార్టి కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోండి



బేతంచెర్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని అన్ని రకాల అభివృద్ధి సాధించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,రా ష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డిలు పిలుపునిచ్చారు.గురువారం మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయం,రైతు భరోసా,విలేజ్ క్లినిక్ భవనాలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో సచివాలయాల ద్వారా పరిపాలన ఇంటి వద్దకే తీసుకురావడం జరిగిందన్నారు.అలాగే రైతుల కోసం రైతుభరోసా కేంద్రాలు,ఆరోగ్య కోసం విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తున్న సేవలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని వారన్నారు.వీటిని సద్వినియోగం చేసుకుని మీ కోసం పనిచేసే ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో దీవించాలని వారు కోరారు.అనంతరం గ్రామానికి చెందిన బ్రహ్మేశ్వరరెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై అనారోగ్యంతో ఉండడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.అదే విధంగా సిమెంట్‌నగర్‌లో రెండు సచివాలయాలు,వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను వారు ప్రారంభించడం జరిగింది.వారితోపాటు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి,మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా ఉసేన్,వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ,మద్దిలేటిస్వామి మాజీ చైర్మన్ బీరవోలు నాగేశ్వరరెడ్డి,సింగిల్‌విండో సొసైటీ అధ్యక్షులు రుద్రవరం నారాయణ,వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ఎద్దుల సురేంద్రనాథ్‌రెడ్డి,గూని నాగరాజు,సర్పంచ్‌లు చిన్న మద్దమ్మ,ఎస్తేరమ్మ,బేతంచెర్ల కౌన్సిలర్ ఇబ్రహీం,ప్లాట్ల దస్తగిరి,కుమా ర్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,శ్రీధర్‌రెడ్డి,కృష్ణారెడ్డి,సునీల్‌రెడ్డి, బుజ్జన్న,బ్రహ్మేశ్వర య్య,యాకోబ్,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,రైతుభరోసా సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సబ్‌కలెక్టర్



హొళగుంద,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : హొళగుంద మండలంలోని రెవెన్యూ అధికారులపై ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ హొళగుందలోని బిసి కాలనీలో పర్యటించారు. అక్కడున్న బిసి కాలనీ మహిళలు,యువత 1,7వ వార్డులకు సంబంధించిన మహిళల మరుగుదొడ్ల స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని కావున మహిళల మరుగుదొడ్ల స్థలం ఆక్రమణకు గురికాకుండ అధికారులు సర్వేచేసి హద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ ఎంపిడిఓకు చరవాణి ద్వారా విషయం తెలిపి అక్రమంగా కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ రూం,ఆర్ఐ రూం,రికార్డుల రూంను సబ్ కలెక్టర్ పరిశీలించి తహశీల్దార్,ఆర్ఐ,వీఆర్‌ఓలు,సర్వేయర్లతో సమావేశం నిర్వహించి మండల ప్రజలు తహశీల్దార్ కార్యాలయానికి వస్తే మెరుగైన సేవలందించాలన్నారు. అలాగే మండలంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే మండలం నుండి వలసలు ఎక్కువగా వెళ్తున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలంలోని తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో చర్చించి వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి లేకుండ చూస్తామన్నారు. మండలంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రెవెన్యూ అధికారులు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్,ఆర్ఐ,సర్వేయర్లు,వీఆర్‌ఓలు తదితరులున్నారు.

## పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమిలేవు

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి
- బుగ్గన బడ్జెట్ అంత అంకెలగారడీనే



బనగానపల్లెరూరల్, ఫి బ్రవరి8, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో ఏ కొత్త అంశాలు లేవన్నారు.బడ్జెట్ మొత్తం కూడా అంకెలగారడీ తప్ప పేద ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగాలేదని మండిపడ్డారు. ప్రతి అంశంలో కూడా ఎన్నికల ముందు హడావుడి చేయడానికి ప్రవేశపెట్టినట్లు ఉందికాని పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన బడ్జెలాలేదన్నారు.రూ.13వేలకోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు,రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60వేల కోట్లకు పెంచిన ఘనత రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గనదేనన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమిలేవని ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58లక్షల కోట్లు దాటాయని వైకాపా హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయని మాజీ ఎమ్మెల్యే బీసీ ఆరోపించారు.2019లో తేదేపా తీసుకున్న దానికంటే నాలుగు రెట్ల అప్పులు తీసుకుని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చిన జగన్ అండ్ కో అని మాజీ ఎమ్మెల్యే బీసీ ధ్వజమెత్తారు.వైకాపా ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ప్రతి స్కీమ్ ఒక స్కామ్‌గా మారిందన్నారు.వైకాపా హయాంలో ధరల పెంపు,పన్నుల భారం తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు.అంతేకాకుండా రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచడం,విద్యుత్ చార్జీల వడ్డనలో ఎక్కడ కూడా రాజీపడని వైకాపా సర్కార్ ఆఖరికి విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌ల్లో రూ.1000కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.అలాగే నాడు నేడు పేరుతో స్కూళ్లకు రంగులువేసి రూ.3వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారని ఆయన విమర్శించారు.అదే విధంగా నేతన్న నేస్తం పేరుతో నేతన్నల బతుకుల్లో ఈ వైకాపా ప్రభుత్వం నిప్పులు పోస్తుందని నూలు,రంగులు,ముడి సరుకుల పై సబ్సిడీలు రద్దు చేయడం చాలా దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు.

## వివాహిత ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన పడకళ్ళ రాణి (30) అనే వివాహిత తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు పడకళ్ళ రాణి అదే గ్రామానికి చెందిన భూపాల్‌తో వివాహం జరిగింది. వారికి పిల్లలు ఉన్నారు. పిల్లలను బడికి పంపే విషయంలో భార్యభర్తల మధ్య గొడవ కారణమంటూ తల్లి వాపోయింది. పరిసితి విషమించడంతో చికిత్సనిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. డాక్టర్లు అక్కడే చనిపోయిం దని నిర్ధారణ చేశారు. ఈమేరకు పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన పార్టీలో లుకలుకలు

-ఈనెల 10న జరిగే మెగా సైన్యంలో ఒక వర్గం బహిష్కరణ



నంద్యాల విద్య, ఫి బ్రవరి 8, ప్రభాతవార్త: అలులేదు శూలులేదు కొడుకుపేరు సోమలింగం అన్న సామెత ప్రకారం జనసేన టిడిపి పొత్తులో కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయం లోపించడంతో వర్గ విభేదాలు బట్టబయలు అ య్యాయి. నంద్యాలలో ఈనెల 10వ తేదిన జన సేన పార్టీ కోసం మెగా సైన్యం కార్య క్రమాన్ని నిర్వహించేందుకు జనసేన నాయకులు విశ్వనాథ్, సుధాకర్, పబ్బతి రవికుమార్‌ల అధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మెగా అభిమానులు ర్యాలీగా నంద్యాల శోభా హోటల్ నుంచి పద్మావతీనగర్, మున్సిపల్ కార్యాలయం సంజీవనగర్ గేట్, ఆత్మకూరు బస్టాండ్ మీదుగా పట్టణశివారులో ఉన్న గోల్డన్ ఫంక్షన్‌హాల్ వరకు వేలాది మందితో ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహించాలని తీర్మా నించారు. అయితే మెగా సైన్యం మేం సిద్ధం కార్యక్రమానికి మరో జనసేన నాయకులు రాచ మడుగు సుందర్, చందు వర్గం బహిస్కరిసు న్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమం ఏకపక్షంగా నిర్వహించడంతో సమాచారాన్ని పార్టీ హైకమాం డ్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు వారుతెలిపారు. టిడిపి జనసేన పొత్తుతో రాబోయే అసెంబ్లీ, పార్లమెం టు ఎన్నికల్లో పోటీచేయాలని తహతహలా డుతున్నారు. ఈసందర ్భంలో జనసేన పార్టీలో లుకలుకలు, వర్గ విభేదాలు సమసిపోయేనా లేదా వేచిచూడాల్సిందే.

## గడ్డివాములు దగ్ధం

హొళగుంద,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో బుధవారం అర్థ రాత్రి దాదాపు 14గడ్డివాములు దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. అర్థరాత్రి ఎస్‌సి కాలనీలో మంటలు వ్యాపించ దంతో గుర్తించిన కాలనీవాసులు, గ్రామస్తులు మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నించారు. అలాగే ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది హెబ్బటం గ్రామానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాదాపు రూ.20లక్షలు విలువ చేసే పశుగ్రాసం పూర్తిగా కాలిబూడిదైనట్లు బాధిత రైతులు శేషగిరి,హరిజన ఈరన్న,హరిజన తిప్పేష్,హరిజన హనుమంతు,హరిజన లక్ష్మన్న,హరిజన నాగేష్‌లు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

